పరీక్ష

[కథ]

శ్రీ వి. కృష్ణమూర్తి

1

ఈరోజుతో కలవులు మొదలు. బడి ఆఖరు. రేపు పరీక్షా ఫలితాలు చెపుతారు. అది ఆడపిల్లల బడి. పిల్లలంతా యెవరిదారిన వారు ఇళ్లకు వెళ్లిపోయారు. కాని లీల కదలలేదు. అది మిమనుస్కూలు. లీల మిమనువారి ఆనాథశరణాయంలో వుండి చదువుకుంటున్న పిల్ల. బడిలో చేరింది మొదలు ఆక్లాసులో మొదటిస్థానం లీలది. ఈక్లాసుపైన ఆబడిలో చదువు లేదు. పెద్ద చదువుకు వెళ్లితే మిమనువార్లు స్కాలర్ షిప్ యిస్తారు.

సాయంకాలం 6 గం॥ వేళ (పాతకైం) మేడమీద బడివరండాలో నుంచుంది లీల. వయస్సు పండ్రెండు సంవత్సరాలు వుండవచ్చు. బయటికి చూస్తున్నది. ఎక్కడికో? నిర్మల నిశ్చల ఆకాశంలోనికో? ఎక్ధాటిగా వస్తున్న సముద్రంహోరులోనికో? అది అచిన్ని ముఖంలో కనబడ్డం లేదు. ఆచిన్ని హృదయంలో సముద్రంలో వున్నంత హోరువున్నా ఆచిన్ని ముఖంలో ఆకాశంలో వున్న నిశ్చలత్వం వుంది. మెల్ల మెల్లగా ముఖంలో కాంతి తగ్గుతున్నది. సూర్యాస్తమయం అయింది. అమ్మాయి యింకా అలానే చూస్తున్నది. అస్తమించిన సూర్యుని కోసమో ఏమో ఆచిన్ని కన్నులనుండి రెండు బాష్పకణాలు భూపతితమైనాయి.

ఇదంతా చూస్తున్నది "మదర్ కమల." ఆమె లీలక్లాసుకు పెద్ద మేష్టరు. గంటకితము వచ్చింది వరాండాలోకి. లీలను చూచింది. ఏదో ఆలోచిస్తున్న పిల్లనుబిలవడ మెందుకని పలకరించలేదు. కాని కనుకొలకులనుంచి ఆరెండు ముత్యాలు రాలేటప్పటికి ఆపెద్దహృదయం ఓపలేకపోయింది. ఈచిన్ని హృదయంలో అప్పుడే యింతబాధ, ఆందోళన ఏమి వుందో అని.

పిలిచింది "అమ్మాయి" అని. లీల వెనుకతిరిగి చూచింది. తన మేష్టరు. "ఏం కావాలి? అలా వున్నావేం? ఇంటికి పోలేదూ?" అని అడిగింది కమల. లీల "వెళుతున్నా" నని నడకసాగించింది. మేష్టారు లీలను తన గదిలోకి తీసుకువెళ్ళి "ఏడుస్తున్నావేం" అని బుజ్జగించి అడిగింది.

ఇందాకటినుంచి ఆగిన ఆ ఉద్వేగం ఇప్పుడు పొంగి పొరలివచ్చింది. లీల దుఃఖాన్ని ఆపుకోలేకపోయింది. కనులకు యిదేమీ బోధపడలేదు. ఓదార్చి, ఓదార్చి "పిచ్చిపిల్లా! ఎందుకేడుస్తావు చెప్పమ్మా" అని అడిగింది.

"నువ్వేకారణం. మదర్ కమలా! నువ్వేకారణం" "అదేమిటి పిచ్చిపిల్లా నేనేం చేశాను." "ఇశ్వేళ పేపరులో "అమ్మ" మీద ఒక వ్యాసం రాయమన్నావు. నేనేం రాయను నాకు అమ్మలేదు. అమ్మ అంటే ఏమిటో నాకు తెలీదు గా. అసలు ప్రతివారికి అమ్మ అనే బంధువు వుంటుంది. ఆ అమ్మ కొంత సహాయం చేస్తుంది అనే భావంగాని ఆలోచనగాని నాకు యింతవరకు కలగనే లేదు. నాకు అమ్మ అనే రక్తబంధువు నిజంగా వుండి ఆమె బిడ్డనే నేను అనే వూహ ఇప్పటి దాకా నాకు తోచలేదు. నీవు పరీక్షలో "మీ అమ్మ" మీద వ్యాసం వ్రాయమంటే నేనేం రాయను? ఈఒక్కపరీక్షతో నాకు ఆరుసంవత్సరాలుగా వస్తున్న "క్లాసుఫస్టు" అనే పేరు పోయిందిగా. ఒక పరీక్షలో తప్పితే పరీక్షంతా తప్పినట్లేగా"

"అమ్మాయి, లీలా! నీహృదయం యింత బాధపడుతున్నదా! నీ అమ్మ ఎవరో నీకు తెలీదుగదా. మరి ప్రశ్నకు ఏంసమాధానం రాశావు"

"ఏంరాయను? మూడుముక్కలు వ్రాశాను. ఏసుక్రీస్తే నాతల్లి, తండ్రిగూడా. ఆయనే నన్ను కాపాడుతున్నాడు" అని వ్రాశాను.

"అవునమ్మా! ఆ ఒక్కముక్కకు నీకు క్లాసంతకన్న ఫస్టుమార్కు ఇవ్వవచ్చు"

"నా ముఖస్తుతికంగాని మదర్! మా అమ్మ ఎవరు?"

"నీకే చెప్పావుగా ఏసుక్రీస్తేనని"

"చెప్పవా మదర్?"

"సరేగాని! ఈకొత్త మేగజీన్ (బడిలోవారు కలిసి వ్రాసి అచ్చువేసుకునే మాసపంచిక) చూచావా! నేనొక కథ వ్రాశాను"

అని పిల్లను మరిపించింది. పిల్ల మరిచి "మదర్ కథ చెప్పవా" అంది.

"ఇప్పుడు కాదులే. రేపు చెప్పుతా. లేకపోతే రాత్రి భోంచేసి నాగదికి రా చెప్పుతాలే" అంది. పిల్ల తొందరగా భోంచేసి మేష్టరు ఇంటికివెళ్లాలని బయల్దేరింది. ఇద్దరు మేడదిగి క్రిందకి వెళ్లారు.

2

అది ఆగృహంలో ఒకగది. గదిలోవున్న సామానే కొద్ది ఒక చిన్నటేబిలుకుర్చీ, ఒకగోడ అల్మారా, ఒకమంచం. గోడ అల్మారా తెరిచేవుంది. అందులోవున్న బట్టలూ ఒకవరసపుస్తకాలు, ఒకవరసగుడ్డలు. గదిలో దీపం యింకా ముట్టించలేదు. గది బాగా చీకటిగా వుంది. ఒకతలుపు, ఒక కిటికీవున్నాయి ఆగదికి. అవి రెండుబార్లగా తెరిచేవున్నాయి. మదర్ కమల గదిదగ్గరకు వచ్చి లోపలికి చూచింది. కుర్చీమీద ఏసుక్రీస్తుఫోటో. శేలమీద మోకాళ్లమీద కూర్చునివుంది లీల. ఎంతసేపటినుంచి అలా కూర్చుందో లీల తెలీదు. మదర్ తన రిస్టువాచి చూచింది, ఎనిమిదయింది. మదర్‌కు అనుమానం పుట్టింది. బహుశః లీల బడినుంచి వచ్చి స్నానం, భోజనం చెయ్యలేదేమోనని "లీలా" అని పిలిచింది.

ఉలిక్కిపడ్డది అమ్మాయి. వెను దిరిగి చూచింది "ఎవరు, మదర్! ఇప్పుడు వచ్చావేం?" అంది.

"అన్నం తిన్నావా?"

"లేదు. ఆకలి లేదు."

"పిచ్చిపిల్లా అన్నం తిని రా పో"

"ఒద్దుగాని నీవు వ్రాసిన కథ చెప్పవూ మదర్"

"ఇంకా మరచిపోలేదూ? సరే అన్నం తిని వస్తే చెప్పుతా. ఇక్కడే వుంటాగా! వెళ్ళిరా పో"

* * *

కథ ప్రారంభించింది మదర్. తాటాకాఫీసులో, కాన్వెంటులో గూడా గంటలు కొట్టారు. ఒక్కొక్కటిచోట పడిపడి.

3

సుబ్బరావుగారు ఎనభైరూపాయిల సుమస్తా. ఏకైకపుత్రిక లీల. పుత్రికపుట్టడం భార్యపోవడం కొన్ని గంటల వ్యవధిలో జరిగాయి. తొమ్మిదేళ్ళు పెంచాడు సుబ్బరావుగారు. టైఫాయిడువచ్చి ఆయనపోయాడు. పోతూపోతూ తమ్ముడు రామారావు కిచ్చాడు లీలను పెంచమని, పదివేలరూపాయిలతో. పదివేల రూపాయలు తీపిగాని పిల్లను పెంచడం కష్టంగా. పదివేలరూపాయాలు రామారావుగారి భార్య మెడలోకి వెళ్లాయిగాని లీలజీవితం వెళ్లడంమాత్రం చాలకష్టతరమౌతున్నది. పింతల్లి సొమ్ములు ఎక్కడి నుంచి వచ్చాయా అనే ప్రశ్న మరచిపోయి, కారాలు మిరియాలు నూరడం ప్రారంభించింది.

రామారావు యిదంతా చూస్తున్నాడు. ఏం చేయగలడు. ఇంటి అధికారి భార్య. అన్నగారిమీద భక్తి అయితేనేం భాగ్యకుడబ్బుమీద వున్న మమకారం అయితేనేం లీలను తీసుకువచ్చినాడు గాని, తదుపరి....

ఇది యిలా వుంటూండగా ఓరోజున ప్రయాణం చేస్తున్నప్పుడు రామారావుగారు ఒక అమ్మగారిని కలుసుకున్నాడు. ఆమె పేరు సుందరమ్మ. ఆమెవయస్సు యాభైపైన వుంటవి.

ఆమెకు పదునాల్గేళ్లకొడుకు లేకలేక కల్గినవాడు. వాడు ఫిఫ్తుఫారం ప్యాసైనాడు. ఆపిల్లవానికి పెళ్లి చెయ్యాలని ఆమెవూహ. డబ్బుగలమనిషి గాబట్టి సుందరమ్మగారు కొడుకుకు కట్నం అక్కరలే దంది. కాని పిల్ల ఈడేరకపోయినా తక్షణం పంపెయ్యాలి అంది. ఏమంటే తన యాభైయేళ్లమని పాయె. ఇంటిపనికి వేరేమనిషి అవసరంలేకుండా పరిపోతుం దని.

రామారావుగారు చూచాడు. డబ్బుగలవారు. పిల్లవాడు శ్రద్ధాబుద్ధులు గలవాడు. సరేనని లీలను ఆ అబ్బాయి కిచ్చి పెళ్లి చేశాడు. పిల్లకు తొమ్మిదేళ్లు పిల్లవాడికి పద్నాలుగేళ్లు. చిలుకా గోరువంకలాగ అయిద్దరూ చాలా సరదాగా వుండేవారు. ఇంట్లో పని వున్నా, వీళ్ల అన్యోన్యాన్ని చూస్తూ, సుందరమ్మ వంటమనిషిని పెట్టింది. రామారావుగారు పంపమని అడగడం లేదు. లీల వెళుతా నన లేదు. ఇంతజేసి పింతల్రిగారిల్లు తనకు ఆరు నెలలుమాత్రమే ఆస్థానమైంది.

దేవుడు తను సృష్టించినజీవులు ఏమాత్రం సుఖపడడం వోర్వడు. సుఖపడితే తన్ను మరుస్తారనీ, కష్టాల్లోవుంటే తన్ను తలుస్తారన ఆయన వూహగాబోలు.

పెళ్లయి ఏడాదివళ్లేప్పటికి లీల విధవ అయింది.

* * *

రోజురోజు లీలకు జీవితం దుఃఖభాజనంగా వుంది. తాను ఈడేరకముందే, లోకం అంటే ఏమిటో ఎరగకముందే, ఈలోక సౌఖ్య మేమిటో చవిచూడకముందే లీల విధవ. సుందరమ్మగారు దయదలచి వెండ్రుకలు వదిలింపిగాని లీల వైధవ్యజీవితకష్టాలు అన్నీ పదియవయేటనే మొదలుపెట్టాలి సాచ్చింది. అత్తా కోడలు యిద్దరూ విధవలే కాబట్టి రాత్రి వంట లేదు. పదోయేటనే యేకభుక్తం, ఏకాదశి, అమావాస్య ఇవన్నీ లీలను చుట్టుకున్నాయి.

* * *

ఏడాది వైధవ్యం గడిచాక లీల పెద్దమనిషయింది. తనలో మార్పులు వస్తున్నాయి. దేహం వికాసవంతం అవుతున్నది. అత్తగారు పరికిణీలు మాన్పించి చీరలు కట్టిస్తున్నది. చొక్కాలు వదిలేసి రవికలు యిప్పించింది. తన్ను చూచినప్పుడల్లా ఏడ్చేది. ఎందుకో. కొన్నాళ్లు తనకు తండ్రి ఆటవస్తువు. తర్వాత ఆరు నెలలు పింతండ్రిగారింట్లో కారాగారవాసం. ఏడాదిపాటు భర్త ఆటవస్తువు. ఇప్పుడా యింట్లో వున్నదల్లా అత్తగారు తన అత్తగారికి మట్టుడిగిపోయాయి. పింతల్లిదగ్గిర నున్న ఆర్నెలలు ఆమె నెల తప్పినందున వాకట్లోకి వెళ్లలేదు. తను నెల కొకసారి గదిలో కూర్చోవాలి. ఎందుకో లీలకు తెలీదు. ఈ మార్పు లెందుకు వచ్చాయో! తను పోయిగా పరికిణీ చొక్కాతో యిల్లంతా అరవకుండా అనుకుండేది లీల.

* * *

ఒకరోజున లీల పాచిపని చేస్తున్నది. వాకిలి వూడ్చింది. నీళ్లు చల్లింది. ముగ్గు వేసింది. పని అంతా అరగంట పైగా పట్టింది. ఇది అంతా మేడమీద ఎదురింటి సుబ్రహ్మణ్యం చూస్తున్నాడు. ఇతడు తనభర్త సహాధ్యాయి. తను యింటికి చాలాసారు వచ్చాడు. భర్త వుండగా రోజూ వచ్చేవాడు. తనతో మాట్లాడేవాడు. తనూ అతన్ని చూచింది. రోజూ ఇదే వరస. ఇరవై రోజులు గడిచాయి. తెల్లవారుజామున పరీక్షరోజుల్లోనైనా నిద్ర లేపని సుబ్రహ్మణ్యం ఇప్పుడు రోజూ 4½ గంటలకు లేస్తాడు. లీల ఎప్పుడు వాకిట్లోకి వస్తుందా అని చూస్తాడు. ఆరోజున లీల రోజూకన్న త్వరగా వచ్చింది. కాని సుబ్రహ్మణ్యం వరండాలో నుంచునేవున్నాడు. లీల మాచి నవ్వింది. అతనూ నవ్వాడు. లోపలి కెళ్ళాడు. వెళ్లిపోయా డనుకుంది లీల. అయిదు నిమిషాల్లో తిరిగి వచ్చాడు. లీల చూచింది. ఒక కాగితము వుండ చుట్టి క్రింద పడేశాడు. తీసుకుంది. రవికలో దాచుకుంది. ఎందుకో. లోపలి కెళ్లగానే చదివింది.

"రేపు నువ్వు ఇవ్వాళిటిలాగే త్వరగా లేచి కనబడు. నేను దగివస్తాను. మీసందులో గడ్డిమేటుదగ్గర నీతో రహస్యంగా మాట్లాడాలి."

"ఏమిటో రహస్యం అత్తయ్యకు చెప్పడమూ. పాపం రహస్య మన్నాడే. అందుకేగాబోలు ఈ మధ్య మాట్లాడడంలేదు. అయినా మాట్లాడడంలో తప్పేముంది" అని నిశ్చయించుకుంది. ఆలేతహృదయంలో వున్నదల్లా ఒకటే వుద్దేశ్యం. ఏమిటో అతను మాట్లాడే పని తను చేస్తున్న పని సంఘరూప్యం అని తనకు తెలీదు.

* * *

"సుబ్రహ్మణ్యం వచ్చాడు గంటసేపు మాట్లాడాడు. ఏ మేమో చెప్పాడు. చాలా దగ్గరసా వచ్చాడు తనచెయ్యి పట్టుకున్నాడు. ఒళ్లంతా నలిపాడు. పాపం ఎంతెన్నో హాం నామీద. ఒట్లుబెట్టు తాకేట్టుగా ఆగడ్డిమేటు మీద పడుకుంటే ఎంతహాయి. నావొళ్లే నేను మరిచిపోయాను. అత్తతేచేలోగా పనికానాలే అనేబెంగ లేకపోతే అత్త లేచేవరకూ అట్లాగే వుందును. అత్తతో చెప్పితే నాసంతోషాని కామె ఎంత సంతోషిస్తుందో... ఒద్దులే పాపం రహస్యం అన్నాడుగా... ఇందులో తప్పేముంది. నేను అత్తయ్య పక్కలో పడుకోడంలే..." అని తంలో తను అనుకుంటూ లీలసూత్రం మొత్తంమీద పులుపాయగానే తన పని చేసుకుంటున్నది. ఇలా రోజూ సుబ్రహ్మణ్యం వస్తూనేవున్నాడు, గడ్డిమేటుఎగ్గరకి.

4

ఏమీ యెరగని అమాయిక లీల. తనకు ఏమి జరిగితే అత్త గదిలో కూర్చోవుసేదో అది జరగడంలేదు. లీలకు సంతోషం వచ్చింది. ప్రతిసెలా నాలుగు రోజులు ఏకాంతవాసం చెయ్యడం వొదిలిపోయింది గదా అని. అత్తయ్య అడిగింది. కోడలు లేదు అన్నది. అత్త నమ్మలేదు. తను వాకిటవుండికూడా ఇంట్లో కలవుతున్నదని అత్త భ్రమ. జాగ్రత్తగా పరిశీలించింది. నిజమే ననుకుంది. బహుశః ఆలస్యమైందేమో, అదే సరిపోతుందిలే అని అత్త సర్దుకుంది.

ఇలా వుంటూవుండగా లీలకు ఉదయాన డోకులు ప్రారంభించాయి. అన్న హితవు తగ్గింది. అత్తకు భయం హెచ్చింది. కోడలికి తెలిసేట్టుగా చెప్పి అడగడం అత్తకు చేతకాలేదు. కోడలిమీద అనుమానమేమీ లేదు. అత్తభయం చూసి లీల సుబ్రహ్మణ్యంతో చెప్పింది. అతను అన్నాడు "నీకు పిల్లవాడు కలుగుతాడు జాగ్రత్త" అని.

"తప్పేముంది" అంది.

"నీవు విధవవుగా. నీకు పిల్లలు పుట్టగూడదు" అన్నాడు.

"విధవ అంటే"

"భర్త లేనిది"

"అయితే యేం జెయ్యను"

"భ్రూణహత్య చెయ్యి"

"అంటే"

"అబార్షన్"

"అంటే"

"గర్భం నాశనం చెయ్యి"

"పుట్టబోయే బిడ్డను చంపమంటావు? ఎందుకు? ఆ పుట్టబోయే బిడ్డ ఏం పాపం చేసింది? పాపం అని తెలీకుండా సుఖంలో పడ్డ నేను, ధైర్యం లేక పోయినా ద్రోహం చేసిన నీవు సుఖంగా వుండాలి. ఆ యేపాప మెరుగనిది బలిదానం కావాలి. బహుశః యిది కాగానే మళ్లీ రమ్మనవుగద. నీకు పెట్టికాలేదుగా! ధైర్యంగా నన్ను పెళ్లిచే సోక్కా రా ను. అప్పుడు నన్ను కనవచ్చు గా. లీలను అమ్మా అని పిలవవచ్చు. లోకం ఈకడుపుకాయడంతో నీకేమీ సంబంధం అడ్డదు. అడ్డలేదు.

లేవట్లు మాట్లాడుతున్నావుసరే. కనే దాన్ని నేనుగా, నీకేంకష్టం, పెళ్లిచేసుకుంటే విడవను గానుగా"

"అబ్బో! సంఘం, మానాన్న, లోకం"

"ఏపాపం. ఎరుగక ఈధోరణి ఏమిటో ఎరుగని నన్ను యిందులోనికి దింపి కడుపు చేసినపుడు ఈసంఘధీతి తండ్రిభయం ఎక్కడికి వెళ్లాయి? యింతస్వార్థమా!"

"ఏమి లీలా ఇంత ఇదిగా మాట్లాడుతున్నావు యివ్వాళ"

"ఏం చెయ్యను. నీసుఖం తీర్చుటని వట్టిపోయినదేలాను, నెట్టి పారేస్తున్నావా! చివరకు ఆత్మరక్షణకు పిల్లిఅయినా, పామయినా, పురుగైనా ఎదురుతిరగదా"

"అంటే నన్నేంచేస్తా నంటావు"

"మీనాన్నతోటి మీఅమ్మతోటి చెప్పుతాను. నన్ను నీకు పెళ్లిచెయ్యమని"

"విధవని, అందులో కడుపుతో వున్న దాన్ని నాకు పెళ్లిచేస్తాడా మీనాన్న"

"నీవేగా కారణం నాకడుపుకి"

"వృథాగా ఎందుకు నోటిగుడుకు. లోకం నిన్నే తిడుతుంది. నామాట విను. రేపు అర్ధరాత్రి యిక్కడకు వస్తాను. రాత్రి ఒంటిగంటకు బండిలో విశాఖపట్నం నిన్ను తీసుకుపోయేందుకు యేర్పాటుచేస్తాను. ఆ వూరిలో ఒకఖామందు నాక్లాసుమేటు. అతన్ని నీకు సర్వఖర్చు లివ్వమని చెప్పుతా. అతని పేరు వెంకటేశ్వర్లు. అతను వకీలు అతని అడ్రసు నేను నీకు సరిగా రేపు చెపుతా. నాలుగునెలలకు నీకు పురుడువస్తుంది ఆవేళకు నేను వస్తాను. వృథాశ్రమయెందుకు? నామాట విను.

* * *

లీల విశాఖపట్నం చేరింది. మిమనుఆస్పత్రిలో చేర్చాడు వెంకటేశ్వర్లు.

* * *

లీలకు పుత్రిక పుట్టింది. మూడు నెలలు దాటగానే ఆస్పత్రివాళ్ళు వెళ్ళిపొమ్మన్నారు. కాని లీలవస్తే నర్సుగా చేర్చి బిడ్డను మేం చూసుకొంటాం అన్నారు. వద్దన్నది. వెంకటేశ్వర్లు వచ్చి సుబ్రహ్మణ్యం యిచ్చాడని వెయ్యిరూపాయి లిచ్చి వెళ్ళిపోయాడు. లీల బిడ్డతో వెళ్లిపోయింది.

* * *

సముద్రం చేరింది. యీ తనకళంకాన్ని నాశనం చేశేస్తే తను వివాహం చేసుకుని సుఖజీవితం చెయ్యవచ్చుగా. ఛా. ఏ కారణంవల్ల సుబ్రహ్మణ్యందయవల్ల పారిపోయి వచ్చిందో ఆకారణంవల్లనే తనబిడ్డను రక్షించాలి అని తలచింది. ఎట్లా? వున్నని వెయ్యి రూపాయిలుమాత్రం.

* * *

లీల ఆస్పత్రిలో చేరినప్పుడు కిరస్తాని పిల్ల యని, భర్త యుద్ధంలో మరణించాడని తమ స్నేహితుడని చెప్పాడు వెంకటేశ్వర్లు. వాళ్ళిచ్చిన క్రాసువుంది గొలుసుకుతగిలించి దాని చివర "లీల" అని పేరుగూడ చెక్కివుంది. ఆ క్రాసుతో బిడ్డను స్పృశించింది సరాసరి ఆర్చుచేజి చర్చికి వెళ్ళింది అక్కడ తను ఆరు, ఏడు నెలలు ప్రతిదినం ఏసుక్రీస్తును ప్రార్థించింది. అక్కడ("అల్టార్") ముఖమంటపంద్గగర తన క్రాసును తనబిడ్డను పెట్టింది "తండ్రీ ఏసుప్రభూ! నీవే దిక్కు నాబిడ్డకు" అని ఆచోటువదలి సరాసరి వెళ్ళిపోయింది. నర్సుగా చేరి కాళీవేళలలో చదువు నేర్చుకుని ఆనందించింది. కాని ఆబిడ్డ తన బిడ్డ అని యెల్లా చెపుతుంది?

* * *

అక్క డాపింది మదర్ కమల "తక్కిందిరేపు చెపుతాలే తెల్లవారింది చూడు కాఫీ తాగు" అని వాకిటి వేపు తిరిగింది. లీల కమలను చూచింది. ఇద్దరి కళ్లల్లో నీళ్లున్నాయి.

"అమ్మా! ఇంకేం చెప్పాలి. నీ పేరు నా కిచ్చి నీవు మారుపేరుతో తిరుగుతున్నావా! అమ్మా! మా అమ్మా! రహస్యంగా నన్ను కాపాడుతున్నావా! అమ్మా! అమ్మా!

* * *

కాని లీల మదర్ కమలను అమ్మా అని ఎలా పిలుస్తుంది? లోకం! సంఘం!! కాని లీల తల్లిని "మదర్" అని పిలవవచ్చు. కమలమన బిడ్డను నేను కనవచ్చు గా. లీలను అమ్మా అని పిలవవచ్చు. లోకం అడ్డదు. అడ్డలేదు.

చదరంగము

మంత్రి బంటాట

శ్రీ భట్లపెనుమర్తి రామకృష్ణారావు

ఇంతవరకు రాజుబంటు నడకతో ప్రారంభమయ్యే కొన్ని ప్రణాళికలను చూచియున్నాము. ఇక మంత్రిబంటుతో ప్రారంభమయ్యే ఆటలను కొన్నిటిని చూతాం. మంత్రిబంటును నడిపి ఆటప్రారంభించేయుంగు, రాజుబంటాటకు మంత్రిబంటాటకు గల ప్రధాన లక్షణాలు, తారతమ్యాలు తెలిసికొంటే ఆటకు కొంత ప్రయోజనంగా ఉండవచ్చు.

రాజుబంటుతో ప్రారంభమయ్యే ఆటల్లో దాడి ఎక్కువ త్వరగా రావటానికి సావకాశ ముంది. మొదటిమంచీ యుక్తికీ, ఆలోచనకూ ఎక్కువ అవసరముం దీ ఆటలో. మంత్రిబంటుతో ప్రారంభమయ్యే ఆటల్లో దాడి చాలా నిదానము. కాయల యొక్క స్థానము, విన్యాసము మొదలైన విషయములకు విలువ హెచ్చు. ఆటగాండ్లకు ఓర్పు హెచ్చుగా కావాలి. రాజుబంటాటలో మొదటిమంచీ, తెరపి, మహా, తట్టు, చిక్కు, జంటముట్టడులు, జంటమహాలు—వగైరాకు ఎక్కువ అవకాశము, వినియోగించినవారికి యెక్కువ ప్రయోజనము కట్టుతుంది. మంత్రిబంటాటలో యెక్కువగా లెక్కింపవలసి వచ్చేవి, మధ్య గళ్ల మీది అధికారము, ఖాళీ నిలువు శ్రేణి (Open file) గడతేరినబంటు, ఎనిమిదవ వరుసలో ఉంచగలిగినకాయలు, బంట్లకాపు నిక్కాపులు మొదలైనవి. ఈ తారతమ్యాలు స్వభావసిద్ధంగా నిదానంమీదగాని లెక్కించటానికి వీలైనవి కావు కనుక ఆట బలాబలాలు యెక్కువ యెత్తులు గడచినగాని తెలియవు. పై వాక్యాలవల్ల మంత్రిబంటాటలో తెరపులు, మహాలు, తట్టులు వగైరాకాని, రాజుబంటాటలో కాయల స్థానానికి, విన్యాసానికి విలువ లేదని కానీ అర్థంకాదు. మంత్రిబంటాటలోను తెరపులు, మహాలు, జంటముట్టడులు అన్నిటికీ తావున్నది. రాజుబంటాటలో కాయల విన్యాసానికి తగు జాగ్రత్తా తీసికోవాలి. కాకపోతే మంత్రిబంటాటలో పైన ఉదాహరించినవాటికి మొదటినుంచీ వీలు సాధారణంగా చిక్కదు.

మంత్రిబంటాట సహజంగా కొంచెం ఇరుకాట. రాజుబంటాట మొదటినుంచీ కొంత తెరపి ఆట. రాజుబంటును జరపటం వల్ల సాధారణంగా రాజువైపున కోటలో ప్రవేశించినరాజుకు, మంత్రిబంటును జరిపిన ఆటలోకంటె తేలికగా దాడి వస్తుంది.

మంత్రిబంటాట సాధారణంగా మంత్రిశకటుబంటును బలియివ్వడంతో ప్రారంభమవుతుంది. బలియిచ్చిన యీమంత్రిశకటుబంటును నల్లకాయ తీసికోనూ వచ్చు, తీసికొనకపోనూ వచ్చు. సాధారణంగా తీసికోకుండానే ఆట సాగుతుంది.

మొదటియెత్తులు కొన్ని పరిశీలిద్దాం.

1. బ. మ 4	బ. మ4
2. బ. మశ4	బ × బ
3. బ. రా 3	

తెల్ల బంటును చంపిన నల్లబంటు మీదకు తెల్లరాజు శకటుతో పగ వచ్చింది. కాని ఆనల్లబంటును రక్షించటానికి ప్రయత్నిస్తే నల్లకాయ ఆట సరిగా సాగదు. సాధారణంగా గేంబిట్టు ఆటలన్నిటిలోనూ కూడా యిటువంటి బంటును వదులుకోకపోతే ఆట దెబ్బతింటుంది. నల్లకాయ యిప్పుడు బంటు నువదులుకొని, కాయల విన్యాసానికి యెక్కువ ప్రయత్నం చేయాలి.

3.	బ. రా4
4. శ × బ	బ × బ
5. బ + బ.	సు. రాశ3
6. సు. మ. శ 3	శ. మ 3
7. సు. శ 3	సు. శ 3
0—0	0—0

2 వ యెత్తులో బంటును చంపకుండా ఆడితే యీమాత్రం తెరపి ఆటకూడా రాదు. నిర్కార్యమైన ఇరుకాట తయారవుతుంది. సాధారణంగా యిదే అనేక కారణాలవల్ల అవలంబిస్తారు ఆటగాళ్లు.

1. బ. మ 4	బ మ 4
2. బ. మ. శ 4	బ. రా 3
3. సు. మ. శ 3	సు. రా. శ 3
4. బ. రా 3	బ. మ. శ 4
5. సు. శ 3	సు. శ 3
6. బ × సు బ	సు × బ
7. శ. సు 5	శ. మ 2 వగైరా

ఇంకొక తేలికరకం మార్పు.

1. బ. మ 4	బ. మ 4
2. బ. మ శ 4	బ. రా 3
3. సు. మ శ 3	సు. రా శ 3
4. శ. సు 5	శ. రా 2
5. సు. శ 3	మ. సు. మ 2
6 బ. రా 3	0—0
7. శ. మ 3	వగైరా.

మెల్బోర్నులో ఆడిన ఒక ఆట మంత్రివైపు బలి— నిరాకరించింది.

తెలుపు	నలుపు
1. బ. మ 4	బ. మ 4
2. బ. మ. శ 4	బ. రా 3
3. సు. మ.శ 3	బ. రా. శ 4
4. సు. శ 3	బ. మ శ 3
5. బ-రా 3	

(దీనికంటె సు. రా 5 మంచి యెత్తుగా కన్పిస్తోంది. ఈ సుర్రాన్ని తిరిమివేయగలబం చేదీ లేదు నల్లబలానికి.)

5. ...	సు. రా శ 3
6. శ.మ 3	శ. మ 3
7. శ.మ2	

(కావలసినంత యిగుర్చాంది ఆట. దీని బదులు బ. శ5 తర్వాత బ.సు4 తర్వాత శ.సు2 ఆడితే యెంత బాగుండును!)

7. ...	బ.మ3
8. బ,మ3	సు.మ2
9. బ.సు4	మ.రా2
10. బ.శ5	శ.శ2
11. బ.మ4.	

(ఈ బంట్లనడక యిప్పుడు వృథా. రాజును కోటలో ప్రవేశింపచేసి రాజు శకటు బంటును ఆడితే యెక్కువ ప్రయోజనకారిగా ఉండేదేమో?)

11. ...	సు.రా5
12. బ.సు5	బ.రా4!

(ఈ యెత్తుతో నల్లజంతువులకు తెరపి వస్తుంది. తెల్లజంతువుల దోవలు మూడేవున్నాయి. అదీగాక, నల్లకాయ సు × సు ఆడి తర్వాత బ.రా5 ఆడి జంతువును కాజేదామని ఉద్దేశంకూడా!)

13. శ × సు	శబ × సు
14. రాసు × బ.	సు × సు
15. బ × సు.	శ × బ
16. ఏ.మశ1	0—0
17 0—0	మ.ఏ5
18. బ. సు3.	మ.ఏ3
19. బ.రాశ4.	

(బాసుడవప్పటికీ, యింతకంటె గత్యంతరమున్నట్లు లేదు. సు.రా2 ఆడితే, నల్లకాయ శ.సు5 ఆడుతుంది. సుసు3 ఆడితే నల్లకాయ రాజును కదిపితే చాలు. మంత్రి ఇదివరకంటె యిరుకైనచోట వుండిపోతుంది.)

19.	బ × బ (మధ్యచంపు)
20. ఏ × బ.	శ.ఏ6.
21. ఏ × ఏ†	ఏ × ఏ
22. మ.రా2	సు.శ3

(22. ...మ.సు3 ఆడి శ × బ. తర్వాత మ × బ ప్రయత్నిస్తే తిరుగేలేదు.)

23. సు.ఏ2	బ.మ5
24. సు.సు4	మ.సు3
25. సు.మ3.	శ × బ.
26. బ × శ.	మ × బ†
27. రా.ఏ1	శ.సు5
28. ఏ.రాసు1	

నాలుగెత్తుల్లో, ఆటకట్టిస్తానని నల్లకాయ తెలియపరిచింది. ఎత్తులు పాఠకుల ప్రయత్నానికి వదలడమైనది.

చదరంగం ఒక సవరణ

గతవారం ప్రకటింపబడిన 15 వ సమస్యయందు నల్లరాజు సుర్రం నిలువు పంక్తి 4 లో నుండవలసినది నల్లసుర్రము. శకటు గాదు. పాఠకులీ సవరణను గమనింపప్రార్థన.



మరొక జయప్రదమైన సంవత్సరం

1942 సంవత్సరములో

క్రొత్త వ్యాపారం

రూ. 9,50,00,000 లకు మించినది

ఇండియాలో గొప్పదియు, బలిష్ఠమైనదియు నగు

ఈ జీవిత భీమాసంస్థ గావించుచున్న

నేవ, రక్షణలయందు గల ప్రజావిశ్వాసము,

ఆదరణాభివృద్ధికి యిదే నిదర్శనము

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కం॥ లిమిటెడ్.

ఇండియాలో స్థాపితము. 1874. హెడ్డాఫీసు : బొంబాయి.

బ్రాంచి ఆఫీసులు:-ఓరియంటల్ బిల్డింగ్సు, ఆర్మీనియన్ వీధి. P.టి. మద్రాసు.

"గ్రేస్ విల్లా", స్టేషన్ రోడ్డు, గుంటూరు.

ఉచిత సలహా:—

పండిత ఇ. ఎస్. గోవన్

నాడీపరీక్ష నిపుణులు

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్స చేయుదురు.

ఏలూరులో 2 రోజులు : ఆగస్టు 17, 18 తేదీలలో

మునిసిపల్ రాధారి బంగాళాయందు

బెజవాడలో 2 రోజులు: ఆగస్టు 19, 20 తేదీలలో

మునిసిపల్ రాధారి బంగాళాయందు

గుంటూరులో 2 రోజులు: ఆగస్టు 21, 22 తేదీలలో

మునిసిపల్ రాధారి బంగాళాయందు

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ లిమిటెడ్,

ఎగ్మూరు, — మదరాసు.

కొద్ది ప్రతులు ప్రింటుకాబడినవి. త్వరపడుడు.

— అనుభవ —

హోమోపతి పశువైద్యచింతామణి

గ్రంథకర్త:-డాక్టరు బి. యల్. నారాయణరావు. ఆంధ్రభాషలో వెలువడిన ప్రథమ పశువైద్య గ్రంథము. ఇందు హోమోపతి చికిత్సలే గాక ఆయుర్వే